మునుగోడును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

● ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మునుగోడులో సబ్‌స్టేషన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యేకోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు,ఆగస్టు 5: మునుగోడును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం నుంచి నల్లగొండ రోడ్డు వంతెన వరుకు నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులు, సెంట్రల్ లైటింగ్, 33 కేవీ సబ్ స్టేషన్, మునుగోడు-చండూరు రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నాలుగు లైన్ల రోడ్డు పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం జక్కలవారిగూడెంలో పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న కాలంలో మునుగోడుకు మరిన్నినిధులు మంజూరు చేయించి ప్రజలకు ఆవసరమైన సౌకర్యాలని పూర్తిగా ఏర్పాటు చేయిస్తానన్నారు. అనంతరం మండల కేంద్రంలో పారిశుధ్యం అధ్వానంగా ఉండడంతో అధికారులపై మండిపడ్డారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలని మండల అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, డీపీఓ మురళి, పీఆర్ డీఈ నాగేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్, నాయకులు జాల వెంకన్న, మిర్యాల వెంకన్న, అంజయ్య గౌడ్, పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.

ధరణి పెండింగ్ ఫైళ్లను పరిష్కరించాలి

● కలెక్టర్ నారాయణరెడ్డి

తిరుమలగిరి(సాగర్) చింతలపాలెం గ్రామసభలో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి

చిట్యాల, ఆగస్టు 5 : ధరణి పెండింగ్ ఫైళ్లను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ నారాయణరెడ్డి తాసీల్దార్ సీ.నారాయణరెడ్డిని ఆదేశించారు. చిట్యాలలో సోమవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం తాసీల్దార్ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బంది హాజరు రిజిష్టరు, ధరణి ఫైళ్లను, రికార్డు గదిని పరిశీలించారు. సిబ్బంది సకాలంలో విధులకు హాజరై క్రమపద్ధతిలో విధులు నిర్వహించాలని, ధరణి ఫైళ్లు తక్కువగా ఉన్నందున రెండు, మూడు రోజుల్లో వాటిని పెండింగ్ ఫైళ్ల సంఖ్యను తగ్గించాలని అన్నారు. ఈ సందర్భంగా కార్యాలయానికి వచ్చిన ప్రజలతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద కాపర్తికి చెందిన రైతు కిష్టయ్య తనకు రెండు గుంటల భూమి పాసుపుస్తకంలో తక్కువగా వచ్చిందని, వెల్మినేడు గ్రామానికి చెందిన కే. మురళికృష్ణ పీఓబీలో దరఖాస్తు నిమిత్తం వచ్చినట్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

ఎర్రచెరువుతండా ప్రాథమిక పాఠశాల తనిఖీ

తిరుమలగిరి(సాగర్) : మండలంలోని ఎర్రచెరువుతండా ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సి.నారాయణరెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ఉపాధ్యాయుడు నర్సయ్య పాల్గొన్నారు.

రైతు సమస్యలు పరిష్కరించే వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తాం

రైతు సమస్యలను నిర్వహించే వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. తిరుమలగిరి(సాగర్) మండలంలోని చింతలపాలెం, నెల్లికల్లు రెవెన్యూ గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కబ్జాలో ఉన్న ప్రతి రైతుకు పాస్ పుస్తకాలు అందజేస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ఐదు బృందాలు గ్రామాల్లో ఉంటారన్నారు. ఆయన వెంట అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్రహ్మణ్యం, ఆర్డీఓ శ్రీనివాస్, తాసీల్దార్, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును పున:పరిశీలించాలి : మాలమహానాడు

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న మాల మహానాడు నేతలు

నల్లగొండ, ఆగస్టు 5: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పున:పరిశీలించాలని మాల మహానాడు ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నేతలు గోలి సైదులు, తాళ్లపల్లి రవి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కేసులో ఈవీ చెన్నయ్య కేసులో ఐదుగురు జడ్జీల తీర్పును పరిగణనలోకి తీసుకోకుండా ఆరుగురు జడ్జీల తీర్పును పరిగణనలోకి తీసుకున్నారని అన్నారు. రాజ్యాంగంలోని 341, 342లో ఏమైనా మార్పులు చేయాలంటే పార్లమెంట్‌లో చట్టం చేసి ఆ తర్వాత రాష్ట్రపతి ఆమోద ముద్ర వేయాల్సి ఉంటుందే తప్ప రాష్ట్రాలకు ఎలాంటి అధికారం ఉండబోదన్నారు. ఆరుగురు జడ్జిల్లో ఒక జడ్జీ పూర్తిగా అంగీకరించలేన్నందున ఈ తీర్పు పూర్తిగా రాజ్యాంగ బద్ధం కాదన్నట్లు తెలిపారు. దీన్ని రాష్ట్రపతికి పంపి పరిశీలించాలని వారు కోరారు. ధర్నాలో రేఖల సైదులు, చింతపల్లి లింగయ్య, అద్దంకి దయాకర్, చింతపల్లి బాలకృష్ణ, తెలగమల్ల యాదగిరి, చలి చీమల యాదగిరి, పెరమాళ్ల ప్రమోద్, మేడిపల్లి లక్ష్మణ్, భూతం అర్జున్, శంకరయ్య పాల్గొన్నారు.

చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని ధర్నా

నల్లగొండ రూరల్, ఆగస్టు 5: చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా పిలుపుమేరకు సోమవారం స్థానిక తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు పెరిక మునికుమార్ మాట్లాడుతూ ఎన్నికల మందు సీఎం రేవంత్‌రెడ్డి చేవెళ్ల బహిరంగ సభలోఎస్సీ డిక్లరేషన్ ప్రకటించారన్నారు. షెడ్యూల్ కులాలకు ఉపాధి, అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తామని హామా ఇచ్చారని,కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల లోపు పూర్తి చేస్తామని మోసరిపూరిత వాగ్దానాలు చేసిందన్నారు. అనంతరం తాసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు పోతెపాక శంకర్, పోతేపాక సాంబయ్య,అనిల్ కుమార్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పరామర్శ

చందంపేట(నేరేడుగొమ్ము), ఆగస్టు 5 : నేరేడుగొమ్ము మండలం కాచరాజుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త వడ్డ్య మంగ్లా సోమవారం మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ మంగ్లా మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, వడ్డ్య బాలు, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ కిషన్‌నాయక్ తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

ఒరిజినల్ కార్ RC పోయినది
నర్సింగ్ శంకర్ S/o.నర్సింహ గ్రా॥బొక్కమంతులపహాడ్ (మం) నిడమనూరు, (జి) నల్లగొండ నివాసి యొక్క Four Whiler Maruthi Suzuki RC No.TS 05 FP 2555 బెజ్జికల్ నుండి త్రిపురారం ప్రయాణిస్తుండగా పోయినది దొరికినవారు సంప్ర॥9000146333.

SSC, ఇంటర్ ఒరిజినల్ మెమోలు పోయినది
నన్నెపంగ వెంకటరమణ D/o.బసవయ్య నాకు సంబంధించిన SSC, ఇంటర్ ఒరిజినల్ మెమోలు కొత్తగూడెం నుండి మిర్యాలగూడకు ఆటోలో ప్రయాణిస్తుండగా పోయినవి. దొరికినవారు సంప్రదించండి. 9502746332.

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మరి "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ దర్వపల్లి, మం॥ సల్లగొండ.
సల్లగొండ : 9182777626 | సల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777636 | తుంగతుర్తి : 9182777638

మిర్యాలగూడ : మొక్కలను నాటుతున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

శాలిగౌరారం: జాలోనిగూడెంలో మొక్క నాటి నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

నీలగిరి : నల్లగొండ 32వ వార్డులో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి , జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, ఆర్డీఓ రవి

ఊరూరా స్వచ్ఛదనం- పచ్చదనం

- జిల్లా వ్యాప్తంగా మొక్కలు నాటింపు, పారిశుధ్య కార్యక్రమాలు ప్రారంభం
- నకిరేకల్, మిర్యాలగూడ, శాలిగౌరారంలో పాల్గొన్న కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు వీరేశం, లక్ష్మారెడ్డి, సామేల్

మిర్యాలగూడ/కట్టంగూర్/హాలియా/చందంపేట, ఆగస్టు 5: ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా సోమవారం ప్రారంభమైంది. ఈ నెల 9 వరకు నిర్వహించనున్న కార్యక్రమంలోభాగంగా గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని మొక్కలు నాటి, పారిశుధ్య పనులు చేపట్టనున్నారు. నకిరేకల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే వేముల వీరేశం, కలెక్టర్ నారాయణరెడ్డి మొక్కలు నాటారు. అంతకుముందుకు నకిరేకల్ మెయిన్ సెంటర్ నుంచి జడ్పీహెచ్ఎస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వీధి కుక్కల బెడద తగ్గించేందుకు జిల్లాలో త్వరలో స్టెరిలైజేషన్ కార్యక్రమం ప్రారంభిస్తామని, ఆ పైలట్ ప్రాజెక్టును నకిరేకల్ నుంచి ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. కట్టంగూర్, నార్కట్‌పల్లి, కట్టంగూర్, కేతేపల్లి, చిట్యాల మండలాల్లో అధికారులు విద్యార్థులు, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది ర్యాలీలు నిర్వహించారు. మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మొక్క నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శాలిగౌరారం మండలంలో జాలోనిగూడెంలో ఎమ్మెల్యే మందుల సామేల్ మొక్కలు నాటి నీళ్లు పోశారు.

అడవిదేవులపల్లి, మాడ్గులపల్లి, దామరచర్ల మండలాల్లో కార్యక్రమాన్ని చేపట్టారు. దేవరకొండ 16వ వార్డు పరిధిలోని ఆర్డీసీ డిపో ఎదురుగా సోమవారం ప్రజలకు పరిసరాల పరిశుభ్రత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణవాసులు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కోరారు. చందంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో పరిసరాల పరిశుభ్రత చేపట్టి చెత్తచెదారం, పిచ్చి మొక్కలను తొలగించారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీల్లో ఊరూరా ర్యాలీ నిర్వహించారు.

● నల్లగొండ సిటీ/ నల్లగొండ రూరల్ : కనగల్ మండలంలోని గ్రామాల్లో వనమహోత్సవంనిర్వహించారు అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండలకేంద్రంలో కనగల్ మండల స్పెషల్ ఆఫీసర్ సదానందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నల్లగొండ మండలంఅన్నెపర్తి గ్రామంలో ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి, తాసీల్దార్ శ్రీనివాస్ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో మొక్కలు నాటారు.

● నీలగిరి: నల్లగొండ 32వ వార్డులో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, ఆర్డీఓ రవితో కలిసి పాల్గొన్నారు.

ఈసందర్భంగా వార్డులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం తిప్పర్తి మండలం సిలార్‌మియా గూడెంలో జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, ఆర్డీఓ రవి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, మెప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

● గట్టుప్పల్(చండూర్) : చండూరు మండలం కొండాపురంలో పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

దేవరకొండ ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, కమిషనర్

హాలియాలో స్వచ్ఛదనం- పచ్చదనం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న డీఈఓ భిక్షపతి, అధికారులు, ప్రజాప్రతినిధులు

కట్టంగూర్ ఉన్నత పాఠశాల అవరణలో చెత్తచెదారాన్ని శుభ్రం చేస్తున్న ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు, అధికారులు

గట్టుప్పల్ : చండూరు మండలం కొండాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

నల్లగొండ రూరల్ : అన్నెపర్తిలో ర్యాలీలో పాల్గొన్న ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి, తాసీల్దార్ శ్రీనివాస్

కనగల్ : మొక్కల పెంపకంపై అవగాహన కల్పిస్తున్న ప్రత్యేకాధికారి సదానందం

వారంలో మరుగుదొడ్లు నిర్మించాలి : ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ, ఆగస్టు 5: వారం రోజుల్లో పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశించారు. సోమవారం ఆయన పట్టణంలోని గాంధీ పార్క్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారం రోజుల్లో పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మించి విద్యార్థుల సమస్యలను తొలగించాలని లేనట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఎంఈఓ బాలాజీనాయక్, ఉపాధ్యాయులు ఉన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే సామేల్

శాలిగౌరారం, ఆగస్టు 5 : రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. డ్రై ఏరియా గ్రామాలైన బైరవునిబండ, తక్కెళ్లపహాడ్, ఆకారం, వల్లాల, పెర్కకొండారం గ్రామాలకు సాగు నీరందించే అక్కెనపెల్లి ఆసీఫ్ నెహర్ కాల్వను ఆయన సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి త్వరలో రైతాంగానికి సాగునీరందనుందని తెలిపారు. కార్యక్రమాల్లో ప్రత్యేకాధికారి రామారావునాయక్, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, తాసీల్దార్ సత్తార్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సమరంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని 80 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను స్థానిక తాసీల్దార్‌కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే అందజేశారు.

నల్లగొండ సబ్ రిజిస్ట్రార్‌గా రాజవర్ధన్ బాధ్యతల స్వీకరణ

నీలగిరి, ఆగస్టు 5 :నల్లగొండ సబ్ రిజిస్ట్రార్-1గా రాజవర్ధన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ సబ్ రిజిస్ట్రర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న కోమటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి హుజూర్‌నగర్‌కు బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో చిట్‌ఫండ్స్ విభాగంలో పని చేస్తున్న రాజవర్ధన్ బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరామర్శ

నార్కట్‌పల్లి, ఆగస్టు 5: పట్టణానికిచెందిన మంద సుధాకర్ తల్లి ఎట్టమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, యానాల అశోక్ రెడ్డి, దుబ్బాక శ్రీధర్ ఉన్నారు.

చిట్యాల:మండలం పెద్ద కాపర్తి గ్రామానికి చెందిన తిరుమలనాథ స్వామి ఆలయం మాజీ చైర్మన్ బాలగోని రాజు తండ్రి దశదిన కర్మకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు మరింత సేవ చేయడం కోసమే గ్రీవెన్స్‌డే

● ఎస్పీ శరత్‌చంద్ర పవార్

ఫిర్యాదు స్వీకరిస్తున్న ఎస్పీ శరత్ చంద్ర పవార్

నీలగిరి,ఆగస్టు 5 : ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. సోమవారం గ్రీవెన్స్‌డే లో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దాదాపు 50మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించొద్దు : ఏఎస్పీ రాములు నాయక్

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డీఎస్పీరాములు నాయక్

నీలగిరి, ఆగస్టు 5 : ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించవద్దని ఏఎస్పీ రాములునాయక్ సూచించారు. మిషన్ పరివర్తన్‌లో భాగంగా సోమవారం కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ యజమానులతో కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ భవన్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్తు కలిగించే మాత్రలు, ఇంజక్షన్లు ఎట్టి పరిస్థితుల్లోను ఇవ్వద్దని చెప్పారు. వాటికి తరచుగా వచ్చే వారి వివరాలు నమోదు చేసి పెట్టాలని చెప్పారు. అవసరమైతే 87126 70266కు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అశ్వినికుమార్, యూనియన్ నాయకులు వెంకటపతి, చిలుకూరి పరమాత్మ, గోవిందు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ-డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో..

స్థానిక బాలికల కళాశాలలో ఎస్ఎఫ్ఐ-డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వన్‌టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలనకు విద్యార్థులు తమ వంతు కృషీ చేయాలన్నారు. కార్యక్రమంలో వన్‌టౌన్ ఎస్ఐ శంకర్, కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి, ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మత్స్యకారులు నదిలోకి చేపల వేటకు వెళ్లొద్దు : తాసీల్దార్

అడవిదేవులపల్లి, ఆగస్టు 5: నాగార్జున సాగర్ ప్రాజెక్టు 16 గేట్లు తెరిచినందున మత్స్యకారులెవరూ నదిలోకి చేపల వేటకు వెళ్ల కూడదని తాసీల్దార్ సురేశ్‌కుమార్ సూచించారు. మండలంలోని సత్రశాల సమీపంలోగల కృష్ణానదిని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని సర్వే నంబర్‌లోని 30 ఎకరాలు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమైనట్లు దినపత్రికల్లో వార్త ప్రచురితం కాగా తాసీల్దార్ సురేశ్ కుమార్, ఆర్ఐ శ్యామ్ ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా తాసీల్దార్ మాట్లాడుతూ సర్వే నంబర్ 431లో 3.08 ఎకరాలు చౌతా ఇనాం, ఇరువురు పట్టేదార్ల పేరిట ఉందని, దానికి సమీపంలోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 435లో కేవలం ముగ్గురు అసైనీలకు 6.20 ఎకరాలు మాత్రమే అసైనమెంట్ చేయబడగా, మిగిలిన 23.20 ఎకరాలు రాళ్లురప్పలు కలిగి పడావుగా ఉందన్నారు. ఈభూమిని ప్రభుత్వ అవసరాల నిమిత్తం వినియోగిస్తామన్నారు.

డీ-40 కాల్వ పూడికతీత పనులు ప్రారంభం

నల్లగొండ రూరల్,ఆగస్టు 5 : పానగల్ ఉదయ సముద్రం నుంచి డీ-40 , సబ్ కాల్వ 1-1 కాలువ పూడికతీత పనులను కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి , మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య చిన్నసూరారంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి సొంత నిధులు, ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పనులు చేపడుతున్నట్లు చెప్పారు. మంగళవారం పూడికతీత పనులు పూర్తయిన వెంటనే ఉదయ సముద్రం నుంచి సాగునీటిని వదిలి చెరువులు నింపనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేశ్, సుంకు ధనలక్ష్మి, పిల్లి యాదగిరి, సతీశ్, యరమద మోహన్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి,నరేశ్, పటేల్ పాల్గొన్నారు.

విద్యార్థులకు మెటీరియల్ అందజేత

చిట్యాల, ఆగస్టు 5: మండలంలోని చిన్నకాపర్తి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు ఆ పాఠశాల పూర్వ విద్యార్థి బెల్లంకొండ లింగస్వామి ఎస్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. లింగస్వామి తరుపున ఈ మెటీరియల్‌ను సోమవారం బోయపల్లి వెంకన్న, రుద్రారపు లక్ష్మణ్, నందిపాటి మహేశ్, వలిగొండ సురేశ్, హెచ్చు స్వామి, రుద్రారపు వెంకన్న, బద్రీనాథ్ అందజేశారు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉన్నాం : డీఎంహెచ్ఎం ఓ శ్రీనివాస్

మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ

నీలగిరి, ఆగస్టు 5: జిల్లాలో సీజనల్ వ్యాధులు, విషజ్వరాలు ప్రబలకుండా అప్రమత్తంగా ఉన్నట్లు డీఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ తెలిపారు. సోమవారం తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో జ్వరాలు ప్రబలుతున్నందున అన్ని రకాల వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో జ్వరం సర్వేను కూడా నిర్వహించినట్లు, అలాగే ప్రజలను అవరసమైన మందులు, పరీక్షల కిట్లు కూడా అన్ని పీహెచ్‌సీల్లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ప్రజలు ఒకటి,రెండు రోజులకు జ్వరం తగ్గకపోతే వెంటనే దగ్గరలోని పీహెచ్‌సీకి రావాలని కోరారు. సమావేశంలో ప్రోగ్రాం అధికారి డా.కల్యాణచక్రవర్తి, డెమో తిరుపతిరెడ్డి ఉన్నారు.

బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్‌వీ నేతలు

నల్లగొండ, ఆగస